RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 21 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 376 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## తేజస్‌లో ప్రయాణించిన భారత్..
## జపాన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌లు

- ఆకట్టుకున్న ఇరుదేశాల సైనిక విన్యాసాలు
- జోధ్‌పుర్‌లో భారత్- జపాన్ సైనిక విన్యాసాలు
- ఈ విన్యాసాలలో భారత్ తరఫున పాల్గొన్న తేజస్, సుకోయ్-30ఎంకేఐ, రఫేల్.. జపాన్ నుంచి పాల్గొన్న ఎఫ్-2ఏ ఫైటర్ జెట్

2



## కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారు

- దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం..
- ఆయన మాటలు నమ్మొద్దు
- కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు
- దళితుల భూములపై మంత్రి పొంగులేటి భరోసా
- భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకేనని, భూసేకరణ కాదని వివరణ
- దళితులు, గిరిజనుల భూ హక్కులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ



**హైదరాబాద్**

రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా - మిగతా3లో



## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ, ఆర్ఎస్ఎస్

- విద్యార్థులకు అండగా రాహుల్: కాంగ్రెస్
- విద్యార్థులను అణచివేస్తున్న వ్యవస్థ వెనుక ఉన్నది బీజేపీ ఆర్ఎస్ఎస్ వాళ్లేనని కాంగ్రెస్ ఆరోపణ
- విద్యా వ్యవస్థను గుల్లగా మార్చి, అవినీతిమయం చేశారని విమర్శ

2



## ఓటర్ల తొలగింపు వెనుక అమిత్ షా ఉన్నారు

ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

# అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు



- ఇందిరమ్మ ఫ్లాట్ లబ్ధిదారులకు గుడ్‌న్యూస్
- నేటి నుంచే అలాట్‌మెంట్ లెటర్స్
- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులకు నేటి నుంచి హౌజింగ్‌బోర్డ్ అలాట్‌మెంట్ లెటర్స్ జారీ చేయనుంది
- ఈ మేరకు లబ్ధిదారుల మొబైళ్లకు నేరుగా పత్రాలను పంపనుంది
- అధికారిక వెబ్‌సైట్ నుంచీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటించింది

**హైదరాబాద్**

ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు శుభవార్త చెప్పింది. ఎంపికైన దరఖాస్తుదారులకు సోమవారం నుంచి అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు (టీజీహెచ్‌బీ) ప్రకటించింది. లబ్ధిదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు నేరుగా వాట్సాప్, ఎస్సెమ్మెస్ ద్వారా ఈ పత్రాలను పంపనున్నారు. అలాగే టీజీహెచ్‌బీ అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. మరోవైపు శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. మల్కం చెరువు వెనుక భాగంలో సుమారు రూ. 750 కోట్లకుపైగా విలువైన 2.85 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఈ ప్రాజెక్టును - మిగతా3లో

## యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరు

- వీధిలో నడిచే ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? అలా చేస్తే మరణ శాసనం రాసుకున్నట్లే
- యూపీలో మహిళల భద్రతపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు
- తన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయింది

2



## నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు



- కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ
- కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు
- అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య
- యువత, బహుజనుల కోసం ఎవరితోనైనా పోరాడుతానని ప్రకటన
- అక్షరాస్యత విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కవిత

3

## ‘120’ స్పీడ్‌తో గాల్లో కలుస్తున్న ప్రాణాలు

- ఓఆర్ఆర్ ఎక్కితే దిగుతామన్న గ్యారెంటీ లేదు!
- అజాగ్రత్త, అతివేగం కారణంగా ఈ ఏడాది 9 నెలల వ్యవధిలోనే ఓఆర్ఆర్‌పై 28 ప్రమాదాలు
- ఈ ఘటనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు
- ఓఆర్ఆర్‌పై భద్రతా చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



**హైదరాబాద్**

అజాగ్రత్త, అతి వేగం, నిర్లక్ష్యం ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై వరస ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మేడ్చల్, శామీర్‌పేట, కీసర, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో ఓఆర్ఆర్ 35 కిలోమీటర్లు విస్తరించి ఉంది. వీటిలో ముఖ్యంగా 9, 7, 6 ఎగ్జిట్ల పరిధిలో ఓఆర్ఆర్‌పైకి వచ్చే వాహనాలు ఎప్పటికప్పుడు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రోడ్డెక్కితే తిరిగొస్తామో లేదో అనే భయం వాహనదారుల్లో నెలకొంది. ఈ సంవత్సరం ప్రారంభమయినప్పటి నుంచి నేటి వరకు 9 నెలల వ్యవధిలో ఓఆర్ఆర్‌పై 28 ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల సంఘటనలను పరిశీలిస్తే మరమ్మతులకు గురైన వాహనాలు రహదారి పక్కన - మిగతా3లో



## మనవాళ్లు చైనాకు పట్టుబడ్డప్పుడు నా పనైపోయిందనుకున్నా


- యువ ఐపీఎస్ అధికారిగా ఉన్నప్పటి ఘటనను గుర్తుచేసుకున్న దోభాల్
- ఆయన పంపిన నిఘా బృందాన్ని చైనా సైన్యం అదుపులోకి తీసుకుంది
- ఈ ఘటనతో తన కెరీర్ ముగిసిపోయిందని భావించినట్లు వెల్లడి
- హెడ్ క్వార్టర్స్ ఇచ్చిన తప్పుడు మ్యాపుల వల్లే సమస్య తలెత్తిందని విచారణలో తేలింది
- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో పాత జ్ఞాపకాలను పంచుకున్న దోభాల్

మహాన్ న్యూస్

# , శ్రీరామ్ శర్మ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

పండిట్ శ్రీరామ్ శర్మ ఆచార్య గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 20 సెప్టెంబర్ 1911 రోజున జన్మించినాడు మరణము, 2 జూన్ 1990 రోజున భారతీయ రచయిత స్వాతంత్ర సమరయోధుడు ఆయన ఆల్ వరల్డ్ గాయత్రి పరివార్ అనే సంస్థని స్థాపించినాడు ఇందులో 150 మిలియన్ సభ్యులే కాక ప్రపంచవ్యాప్తంగా 5000 కేంద్రాలు ఉన్నాయి దానికి అదనంగా దేవ్ సంస్కృతి విశ్వవిద్యాలయం కూడా ఉంది ఆయన గాయత్రీ మంత్రం ప్రాముఖ్యతను ప్రచారంలోకి తెచ్చినాడు అలాగే ఆయన 3400 కంటే ఎక్కువ బుక్కులు ఎట్ల రచయిత ఆయన మొత్తం వేద గ్రంథాల వ్యాఖ్యాత వేదాలు పురాణాలు ఉపనిషత్తులు ఆయన శాస్త్రీయ ఆధ్యాత్మికతకు మార్గదర్శకుడు జననము 20 సెప్టెంబర్ 1911 రోజున జన్మస్థలం ఆగ్రా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో మరణము, 2 జోన్ 1990 రోజున వయస్సు 78 సంవత్సరంలో శాంతి కుంజ్ హరిద్వార్ ఉత్తరాఖండ్ భారత దేశంలో మరణించినాడు జాతీయత భారతీయుడు భాగస్వాములు భగవతి దేవి శర్మ పిల్లలు శైలబాల స్పాండ్యా తండ్రి కృపా కిషోర్ శర్మ తల్లి మాత దుంకుమరీదేవి యుగ నిర్మాణ యోజన లుక్ నిర్మాణ యోజన అనే అంతర్జాతీయ సామాజిక సంస్కర్త ఉద్యమం భగవతి దేవి నిరశర్మతో కలిసి శ్రీరామ్ శర్మ స్థాపించినాడు ఇది ప్రపంచం సాంస్కృతిక ఆధ్యాత్మిక శుద్ధికరణ మేధో పునర్నిర్మాణం కోసం ప్రారంభించబడింది ఈ ఉద్యమం ప్రస్తుతం 88 దేశాల్లో భారత దేశంలోని కొన్ని జిల్లాలలో కూడా నడుస్తుంది శాంతి కుంజు హరిద్వార్ లోని మతపరమైన పర్యాటక ఆకర్షణ మాత్రమే కాదు ఆల్ వరల్డ్ గాయత్రి పరివార్ ప్రధాన కార్యాలయం కూడా ఇక్కడనే ఉన్నది శాంతి కుంజును 1971లో భగవతి దేవి శర్మతో కలిసి శ్రీరామ్ శర్మ చిన్నగా స్థాపించినాడు దీనిని గాయత్రీ నగర్ పేరు మీదుగా విస్తరించినాడు శాంతి కుంజ్ దేవ్ సంస్కృతికి విశ్వవిద్యాలయ రెండు శైలబాల పాండ్యా నేతృత్వంలోనే శ్రీ వేదమాత గాయత్రి ట్రస్ట్ కింద పని చేస్తాయి దేశంలోని జాతీయ రహదారి 58లో హరిద్వార్ రైల్వే స్టేషన్ నుండి రిషికేష్ వైపు వారు కులం దూరంలో శాంతి ఉంది శాంతి కుంజ్ చేరుకోవడానికి సమీప విమానాశ్రయాలు రెండు అవి జాలి గ్రాంట్ విమానాశ్రయం డెహ్రాడూన్ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వ్యక్తిగత జీవితం శ్రీరాం శర్మ 20 సెప్టెంబర్ 1911 రోజున ఉత్తర ప్రదేశ్ లోని ఆగ్రాలో జన్మించినాడు సమాజ అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం ఆయన అభిరాల కృషి చేసినాడు ఆయన 78 ఏళ్ల వయసులో, 2 జూన్ 1990 రోజున తుది శ్వాస విడిచాడు ఆయన మరణ తేదీ సందర్భంగా గాయత్రీ జయంతి మహానిర్వణ దివస్లను కలిసి జరుపుకుంటారు ఆయన సర్వేశ్వరాయ నంద నో తన ఆధ్యాత్మిక గురువుగా భావించినాడు ఈరోజు పండిత్ శ్రీరామ్ శర్మ ఆచార్య గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య

పండిట్ శ్రీరామ్ శర్మ ఆచార్య



జననం 1911 సెప్టెంబరు 20

కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

# అయ్యగారి సాంబశివరావు గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఏఎస్ రావు గా ప్రసిద్ధి చెందిన అయ్యగారి సాంబశివరావు భారతీయ అనుశాస్త్రవేత్త 1914 నుండి 2003 వరకు భారతదేశ అనుశాస్త్రవేత్త హైదరాబాదులోని ఈసీఐఎల్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇండియా లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఈయన పేరు మీదనే హైదరాబాదులో ఈసీఐఎల్ ఉద్యోగులు నివసించే కాలనీకి ఏఎస్ రావు నగర్ గా నామకరణం చేసినారు 20 సెప్టెంబర్ 1914 రోజున పశ్చిమగోదావరి జిల్లా నూకలు గ్రామంలో జన్మించినాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశం మరణము 31 అక్టోబర్ 2003 రోజున హైదరాబాద్ను మరణించినాడు పౌరసత్వం భారతదేశ చదువు భౌతిక శాస్త్రం విశ్వవిద్యాలయం బనారసి హిందూ విశ్వవిద్యాలయం ఉత్తర ప్రదేశ్ స్టోన్ ఫర్డ్ విశ్వవిద్యాలయం పురస్కారాలు పద్మభూషణ్ పురస్కారం బాల్యం విద్యాభ్యాసం ఏఎస్ రావు 20 సెప్టెంబర్ 1914 రోజున పశ్చిమగోదావరి జిల్లా మొగల్లులోనే జన్మించినాడు బెనారస్ హిందూ విశ్వదాళం నుండి విజ్ఞాన శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ అందుకుని అక్కడే అధ్యాపకునిగా ఆరు సంవత్సరాల పాటు పరిశోధన చేశాడు 1946లో సాంబశివరావు స్టోన్ ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో మాస్టర్ డిగ్రీ చేయడానికి ప్రతిష్టాత్మక టాటా ఉపకార వేతనాలకు ఎన్నిక అయినాడు 1947లో స్టోన్ ఫోర్ట్ నుండి ఇంజనీరింగ్ పట్టా పుచ్చుకొని భారతదేశం తిరిగి వచ్చి తర్వాత భారత దేశ అనుశక్తి విభాగంలో అనుశాస్త్రవేత్తగా చేరాడు అక్కడ హోమి బాబా వంటి ప్రముఖులతో కలిసి పని చేసినాడు ఇతను 2003 అక్టోబర్ 31 రోజున మరణించినాడు విజయాలు సాంబశివరావు హోమి బాబా విక్రమ్ సారాభాయ్ లతో కలిసి పని చేసినాడు అతడు భారతదేశంలో గల యువ శాస్త్రవేత్తలు సాంకేతిక నిపుణులు శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నారు అనే అంటారు ఇది పరిశ్రమల అభివృద్ధికి ఎలక్ట్రానిక్ అధ్యయనం భారతదేశంలో ఎలా ఉండాలో పరిపూర్ణ నివేదికను సూచనలను అందజేసింది బాబా కమిటీ నివేదిక భారతదేశంలో ఎలక్ట్రానిక్ పరిశ్రమల అభివృద్ధికి మొదటి నమూనా అయింది ఇది రావు గారి నమ్మకానికి ప్రయోగాత్మక అనుభవాలను గుర్తుగా ఉంది ఈ నివేదిక ప్రాప్తికి భారత ప్రభుత్వం సొంతంగా ఈసీఐఎల్ అనే సంస్థను 1967 ఏప్రిల్ 11 రోజున స్థాపించింది దీనికి చైర్మన్ గా విక్రమ్ సారాభాయ్ మొదటి బోర్డ్ డైరెక్టర్గా రావు గారు మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరించినాడు మొదటి పది సంవత్సరాల్లో రావు గారు ఈసీఐఎల్ కు చక్కనిగా ఉండి ఉత్పత్తి సామర్థ్యాన్ని వ్యాపారాన్ని సహాయాన్ని ఉపాధి సామర్థ్యాన్ని విశేషంగా పెంచినారు ఈ సమస్యలు రావు అనుభవాల వలన భారత ప్రభుత్వం 971లో రావు గారిని ఎలక్ట్రానిక్ కమిషన్లు ముఖ్య సభ్యులుగా నియమించినారు డాక్టర్ ఏఎస్ రావు గారు ప్రతిభావంతుడైన శాస్త్రవేత్త ఇంజనీరు వ్యవస్థాపకుడు నాయకుడు స్వదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ స్థాపించడంలో భారత అను రియాక్టర్లను నియంత్రించుట వ్యవస్థలను అభివృద్ధి చేయుటకు కాస్మిక్ కిరణాలపై అధ్యయనం చేసిన శాస్త్రవేత్త ఆయన ప్రసిద్ధ మానవతావాది సౌమ్యవాది హాయ్ అన్న మధ్య తరగతి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాడు ఆయన కాలంలో సామాన్య ప్రజలకు మరుగుదొడ్లు కట్టించుటకు విశేష కృషి చేయడం అతనికి ప్రజలపై ఉన్న అభిమానానికి గుర్తుగా చెప్పుకోవచ్చు డాక్టర్ ఏఎస్ రావు ఎలక్ట్రానిక్ పరిశ్రమ అభివృద్ధికి కృషిచేసి భారత దేశ ప్రఖ్యాతిని పెంపొందించిన వ్యక్తి అతను అక్టోబర్ 31 2003న మరణించినాడు రావు గారికి పురస్కారాలు రావు గారు శాస్త్ర విజ్ఞాన అభివృద్ధి యునైటెడ్ నేషనల్ లో జరిగే అనుసక్తి ఉపయోగాలపై శాంతి సమావేశాల వంటి అనేక అంతర్జాతీయ సమావేశాలకు భారతదేశం తరపున పాల్గొన్నారు 1960 శాంతి స్వరూప్ నగర్ పురస్కారం 1965 గౌరవ డాక్టరేట్ ఆంధ్ర విశ్వవిద్యాలయం 1969 పద్మ భూషణ్ పురస్కారం 1972 ఫెలో ఆఫ్ ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 1974 విక్కీ అవార్డ్ ఆఫ్ అవుట్ స్టాండింగ్ అచీవ్మెంట్ ఇన్ ఇంజనీరింగ్ 1976 ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా వారి నేషనల్ డిజైన్ అవార్డు 1977 ఆంధ్ర ప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్స్ యొక్క విశిష్ట శాస్త్రవేత్త అవార్డు 1988 డాక్టర్ నాయుడు అమ్మ స్మారక బంగారు పతకం 1989 హైదరాబాదులో ఏఎస్ రావు నగర్ కాలనీ ఈసీఐఎల్ లో ఉద్యోగులు 1980లో సొసైటీని ఏర్పాటు చేసి సుమారు 120 ఎకరాల్లో ఏ ఎస్ ఆర్ రావు గారి పేరుతో కాలనీ ఏర్పాటు చేసినారు దీనికి అతని పూర్తిగా సహకరించినాడు అతను జయంతి సందర్భంగా ఈసీఐఎల్ ఉద్యోగులు మాజీ ఉద్యోగులు ఈసీఐఎల్ సొసైటీ లిమిటెడ్ ఏఎస్ రావు నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఈసీఓఏ ఈసీఐఎల్ కార్మిక సంఘం తదితర స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో ఏటాఫల సేవ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ ఆధ్వర్యంలో వేట డిసెంబర్ లో విద్యార్థులకు సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు ఈరోజు ఏఎస్ రావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం జేఏసీ గౌరవ అధ్యక్షుడు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

ఏఎస్ రావు
(అయ్యగారి సాంబశివరావు)



సెప్టెంబర్ 20, 1914

# వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న చింత సాయినాథ్

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20లి** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని పలు వినాయక మండపాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్ సందర్శించారు. ప్రగతి అసోసియేషన్, వసంత్‌నగర్, పోతిరెడ్డిపల్లి వివేకానంద యూత్, వివేకానందనగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, భక్తులు, యువత సాయినాథ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పేలా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లాడే మల్లేశం, శ్రవణ్ రెడ్డి, మోహన్ సింగ్ నాయక్, వెంకట్, మల్లేశం గౌతమ్, దిలీప్, వాజిత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఆయా మండపాల వద్ద భక్తులు, యువకులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇందిరానగర్ సిసి రోడ్ల నిర్మాణ వ్యయం సుమారు 32 లక్షల రూపాయలు.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 20 విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్.** గాజుల రామారం సర్కిల్ పరిధిలోని ఇందిరా నగర్ కు సుమారు రూపాయల 32 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీ శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గాడు మాట్లాడుతూ కాలనీలా అంతర్గత రహదారుల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ శ్రీ రేవంత్ రెడ్డికి మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు అదేవిధంగా కాలనీలో నూతన మంచి నీటి పైపులైన్ సమస్యపై జలమండలి అధికారి ఎండి అశోక్ రెడ్డి తో మాట్లాడి సమస్యను త్వరలోనే పరిష్క రించే చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు అనంతరం స్థానిక నాయకులు శ్రీశైలం గౌడును శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్ నాయకులు సయ్యద్ రషీద్ బేగ్ బుచ్చిరెడ్డి ఆరిఫ్ కృష్ణ యాదగిరి బద్రి కిరణ్ సుధాకర్ శివకుమార్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాలజ్ గణనాథున్ని దర్శించుకోవడానికి పాదయాత్ర తో బయలు దేరిన మహిళలు.



**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది: 20-9-2026.** కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు.నిర్మల్ జిల్లా కుబీర్ మండలానికి ఆనుకుని ఉన్న మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన పాలజ్ గ్రామంలో గత 78 సంవత్సరాల క్రితం కర్రతో తయారు చేసిన వినాయకుడిని దర్శించుకునేందుకు కుబీర్ నుండి వారికి ఎలాంటి పాద రక్షలు లేకుండా దాదాపు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న విఘ్నేశ్వరున్ని దర్శించుకోవడం వల్ల తమ కోరికలు, విఘ్నాలు తొలగించే వినాయకుడికి మొక్కులు తీర్చుకుంటారు.భక్తులు ఉదయం పాదయాత్ర చేస్తూ బయలు దేరి దేవునికి అభిషేకం, పూజలు చేసి హారతులతో పాటలు పాడుతూ ధూపదీప నైవేద్యాలతో పూజించి అక్కడ అన్నదానం స్వకరించి తిరుగు ప్రయాణం చేస్తారు.

## కన్నుల పండువగా సాగిన విఘ్నేశ్వరుని 7వ రోజు నిమజ్జన ఉత్సవాలు.



**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది:**20-9-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు.నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని బెల్గాం,ధార్ కుబీర్,గొడిసెర,పాంగ్ర ,చాత, గ్రామాలలో వినాయకుని నిమజ్జనం శోభాయమానంగా జరిగింది.ముందుగా గణపతికి భక్తి శ్రద్ధలతో, మంగళ హారతులతో పూజలు చేసి గణనాథున్ని స్మరించుకుంటూ గణపతి బప్పా "మోరియా వచ్చే సంవత్సరం రావయ్యా" అంటూ బ్యాండు మేళాలతో , భాజా భజంత్రీలతో, డప్పు సప్పుళ్ళతో,డిజే మోతల మధ్య చిన్న చిన్న పిల్లలు,యువతీ, యువకులు న్రుత్యాలు చేస్తూ ఊరిలోని వాడ వాడల్లో ఊరేగింపు ర్వహించారు.ఈ నిమజ్జన కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి గణనా థులను తిరిగి గంగమ్మ ఒడిలో ( జలంలో) ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేశారు.

## తెలంగాణ రక్షణ సేన నిర్మల్ నియోజకవర్గం ఇన్చార్జిగా డాక్టర్ చంద్రప్రకాష్ మాల్వే గారిని.

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :** 19-9-2026నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నియమించినట్లు తెలంగాణ రక్షణ సేన చీఫ్ శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు హైదరాబాదులో పార్టీ కార్యాలయం నందు నియామక పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నిర్మల్ జిల్లా అధ్యక్షులు లోకిని రాము గారు మరియు సీనియర్ మాజీ మంత్రివర్యులు బుడ జనార్ధన్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్రకాష్ మాల్వే గారు మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఇచ్చిన బాధ్యతను నిర్మల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు



మహాన్ న్యూస్

# స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

మా పద్మశాలి జాతి బిడ్డ మా పద్మశాలి వంశంలో ఒక పెద్ద దిక్కుగా ఎదిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మా పద్మశాలి సమాజంలో జన్మించిన ముద్దుబిడ్డ వారి జననము 27 సెప్టెంబర్ 1915 రోజున జన్మించినారు మరణము 25 సెప్టెంబర్ 2012 రోజున మరణించినాడు తెలంగాణ తిరుగుబాటులో పాల్గొన్న ఒక భారత స్వాతంత్ర సమరయోధుడు మరియు తెలంగాణ కార్యకర్త ఆయన తన జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం , పోరాడాడు, వ్యక్తిగత వివరాలు పుట్టింది 27 సెప్టెంబర్ 1915 రోజున వాంకిడి ఆసిఫా జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో మరణము 21 సెప్టెంబర్ 2012 వయసు 96 సంవత్సరంలో మరణ స్థలం హైదరాబాద్ ఆంధ్ర ప్రదేశ్ భారతదేశం వీరి యొక్క భాగస్వామి డాక్టర్ కొండ శకుంతల దేవి గారు పిల్లలు సంతానం ఇద్దరు కుమారులు మరియు ఒక కుమార్తె బాల్యం బాపూజీ హైదరాబాద్ రాష్ట్రం ప్రస్తుతం తెలంగాణలోని కొమరం భీం జిల్లా వాంకిడి గ్రామంలో పద్మశాలి కుటుంబంలో జన్మించినాడు బాపూజీ 1941లో మహాత్మా గాంధీని కలుసుకొని ఆయన స్ఫూర్తితో 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు తెలంగాణ ఉద్యమం 1952 నుండి 1969 వరకు ఆయన 1952 నాన్ ముల్కీఉద్యమంలో పాల్గొన్నారు తెలంగాణ సమస్య కోసం 1969 మార్చి 29వ రోజున తన పదవులకు రాజీనామా చేసినాడు రాజీనామా చేసిన పదవులు ఆప్కారి శాఖ మాత్యులు కుటీర పరిశ్రమ శాఖ మాత్యులు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ తదితర పదవులకు ఒకే ఒక కలం పోటుతో రాజీనామా చేసి రాజీపడని వీరుడు ధీరుడు పద్మశాలి అని మేము మా కొండా గారిని స్మరించుకుంటాము కొండా లక్ష్మణ్ బాపూజీ అనగానే తెలంగాణ రాష్ట్రానికి ఒక కొండంత అండగా బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అందరికీ కూడా హైకోర్టులో న్యాయమూర్తిగా ఎందరికో ఉచిత సేవలు అందించిన మా బాపూజీ గారికి ఈరోజు వర్ధంతి సందర్భంగా వారికి పాదాభివందనాలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ రాజీనామా చేసిన తర్వాత ఆయన మళ్లీ అసెంబ్లీ ముఖం చూడలేదు అసెంబ్లీ వైపు కూడా అతను రావడానికి ఇష్టపడలేదు మరియు లక్ష్మణ్ బాబుజి గారు పదవికి రాజీనామా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలోని మొదటి మంత్రి ఆయనే ఆ తర్వాత 1969 తెలంగాణ ఉద్యమానికి ఊపునివ్వడంలో పాల్గొన్నారు రాజకీయ జీవితం ఆయన 1952లో ఆసిఫాబాద్ నియోజక వర్గం నుండి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు 1957లో ఆసిఫాబాద్ రిజర్వు నియోజకవర్గ మారడంతో ఆయన పద్మశాలి జనాభా అధికంగా ఉన్న నల్గొండ జిల్లాకు మారాడు ఆయన 1957లో చిన్న కొండూరు తరువాత బోనగిరిగా పేరు మార్చబడింది ఆ నియోజకవర్గం నుండి గెలిచి 1957 నుండి 1960 వరకు డిప్యూటీ స్పీకర్గా మరియు 1960 నుండి 1962 వరకు మంత్రిగా పనిచేసినడు ఆయన 1962 లో మునుగోడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినారు కానీ ఆ తర్వాత బోనగిరి శాసనసభ నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు 1967 1972 1978 వరకు ఎమ్మెల్యేగా మరియు మంత్రిగా 1967 నుండి 1969 వరకు పనిచేసినాడు తన సామర్థ్యాలు నిష్క పటమైన స్వభావం స్వచ్ఛమైన ప్రతిబింబం కారణంగా ఆయన రెండు సార్లు ముఖ్యమంత్రి పదవికి ప్రధాన పోటీదారులు నిలిచినారు కాంగ్రెస్ లోనే కుల సమీకరణాలు అంతర్గత రాజకీయాల కారణంగా ఆయన ఆ అవకాశాన్ని కోల్పోయినారు అందరికీ తెలిసిన విషయమే మండల కమిషన్ సిఫార్సులను మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వ్యతిరేకించడంతో అసంతృప్తి చెంది ఆయన 1987లో కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినాడు తెలంగాణ ఉద్యమం 2008 నుండి 2012 ఆయన తెలంగాణ సాధన సమితిలో సభ్యుడు ఆయన మేము నవంబర్ 2న 2008 రోజున తెలంగాణకు రాష్ట్ర హోదాను గంభీరంగా ప్రకటిస్తున్నాము అని ప్రకటించినాడు తెలంగాణ ప్రాంతానికి చెందిన చాలామంది నాయకులలా కాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగం చేసి ధైర్యం చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాలుగు దశాబ్దాల పాటు అధికారానికి దూరంగా ఉన్నారు హైదరాబాదులో అఖిల భారత పద్మశాలి సంఘం ఏర్పాటులో కీలకపాత్ర పోషించినారు ఆయనకు గౌరవంగా 2014లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన గౌరవార్థం హైదరాబాదులోని ఉద్యానవన విశ్వవిద్యాలయానికి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం అని నామకరణం చేసింది ఆయన పుట్టినరోజు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరుపుకుంటుంది 21 సెప్టెంబర్ 2012 రోజున హైదరాబాద్ లోని తన నివాసం జలదృశ్యంలో మరణించినాడు వ్యక్తిగత జీవితం అతను శకుంతల దేవిని వివాహం చేసుకున్నాడు మరియు అతనికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు ఈరోజు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ మరియు బాపూజీ గారికి పాదాభివందనాలు తెలియజేస్తూ బాపూజీ గారి అభిమానిగా ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత టీచర్స్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్

కొండా లక్ష్మణ్ బాపూజీ



కొండా లక్ష్మణ్ బాపూజీ

మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి పేరు చెప్పుకొని చాలామంది బ్రతుకు బండిని నడిపిస్తున్నారు ముఖ్యంగా బాపూజీ గారి నామస్మరం చేసుకుంటూ కొంతమంది స్వార్థపరులు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరు ప్రతిష్టను దిగజారిస్తున్నారని చెప్పడానికి చింతిస్తున్నాను దుఃఖిస్తున్నాను బాధిస్తున్నాను మరియు బాపూజీ గారికి కర్నాటి మనోహర్ కన్నీటి గాధలతో కన్నీటి ధారలతో మీ కర్నాటి బాపూజీ గారికి విన్నపం ఏమిటి అనగా బాపూజీ గారు మీరు ఏ లోకంలో ఉన్న మీరు మా తెలంగాణ కోసం మా పద్మశాలి సమాజాని కోసం మా నేత సమాజాని కోసం మా చేనేత సమాజం కోసం పరితపిస్తారని అలాగే తెలంగాణ కోసం మీరు ఇప్పటికే కాదు సూర్య చంద్రులు ఉన్నంతవరకు మీ మనస్సు పూర్తిగా తెలంగాణపై మరియు తెలంగాణలో ఉన్నటువంటి బీసీ ఎస్టీ ఎస్టీ మైనార్టీ వర్గాలపై మరియు ముఖ్యంగా మన పద్మశాలి సామాజిక వర్గానికి చెందినటువంటి పద్మశాలి వర్గానికి చేనేత వర్గానికి నేత కార్మికులకు అందరికీ కూడా మీ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ మరొక్కసారి కుండా లక్ష్మణ్ బాపూజీ గారికి పాదాభివందనాలు తెలియజేస్తూ వారి యొక్క పాదము 12 ఇంచులు 12 అంగుళాలు అనగా ఒక ఫీటు ఆయనకు చెప్పులు ఏ ఒక్క షో రూమ్ లో లభించకపోవును బాపూజీ గారు ఆర్డర్ ఇచ్చి మోచీలతో కుట్టించుకునేవాడు దానికి నిదర్శనం మీ కర్నాటి మనోహర్ బాపూజీ గారికి కన్నీటి దారాలతో కర్నాటి మనోహర్ ఓం శాంతి ఓంశాంతి ఓంశాంతి స్వర్గలోక ప్రాప్తిరస్తు

# జోగిపేటలో అభివృద్ధికి కేరాఫ్ గా నిలుస్తున్న పదో వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ళ రేఖ ప్రవీణ్



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20 అందోల్ జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మరియు 10వ వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ళ రేఖ ప్రవీణ్ తన వార్డ్ అభివృద్ధితో పాటు మున్సిపాలిటీ మొత్తం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. మున్సిపల్ పదో వార్డ్ కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తన మార్కు పాలనతో అందరి మన్ననలు పొందుతున్నారు. 10వ వార్డ్ లో పట్లోళ్ల ప్రవీణ్ రేఖ చేసిన అభివృద్ధి పనులు: 2. పారిశుధ్యంలో నెంబర్ వన్: జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోనే 10వ వార్డ్ ను అత్యంత పరిశుభ్రమైన వార్డ్ గా తీర్చిదిద్దారు. రోజూ ఉదయాన్నే స్వయంగా పారిశుధ్య పనులను పర్యవేక్షించడం, చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడటం వారి ప్రత్యేకత. 3. వీధి దీపాలు, మౌలిక వసతులు: వార్డ్ మొత్తం నాజూణ వీధి దీపాలు, స్మశాన వాటిక అభివృద్ధి, పార్కుల సుందరీకరణ వంటి పనులతో వార్డ్ కు కొత్త కళ తెచ్చారు. లి4. ప్రజల మనిషి – పట్లోళ్ళ రేఖ ప్రవీణ్ సామాన్య కౌన్సిలర్ లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చే పట్లోళ్ళ రేఖ ప్రవీణ్ సేవా గుణాన్ని 10వ వార్డ్ ప్రజలు మనసారా కొనియాడుతున్నారు. పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుపోతూ, జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న పట్లోళ్ళ రేఖ ప్రవీణ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు రావాలని వార్డ్ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న అన్నయ్యగారి సాయి ప్రతాప్ గారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్

అన్నయ్యగారి సాయిప్రతాప్




భారత ప్రభుత్వ అధికారిక పార్లమెంటు సభ్యుల వెబ్సైటులో

అన్నయ్య గారి సాయి ప్రతాప్ జననము 20 సెప్టెంబర్ 1944 భారత పార్లమెంటు సభ్యుడు ఇతను రాజంపేట లోక్సభ నియోజకవర్గంలో నుండి, 9, వ, 10, వ, 11, వ, 12, వ, 14, వ, లోక్సభలకు భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఐదుసార్లు ఎన్నికయ్యాడు మాజీ పార్లమెంట్ సభ్యుడు నియోజకవర్గం రాజంపేట వ్యక్తిగత వివరాలు 20 సెప్టెంబర్ 1944 ప్రస్తుతం వయస్సు 82 సంవత్సరంలో జన్మస్థానము కులార్ కర్ణాటక రాష్ట్రం భారతదేశం రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ జీవిత భాగస్వామి కృష్ణవేణి సంతానం ఒక కూతురు నివాసం కడప మొత్తం హిందూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి గుల్బర్గా వైద్య కళాశాలలో సహధ్యాయి అయినా సాయి ప్రతాప్ అతడి ప్రోత్బలంతోనే 1989లో పార్లమెంటు ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లో అడుగుపెట్టినాడు కాలేజీ రోజుల నుంచి 2009లో రాజశేఖర్ రెడ్డి మృతి చెంది వరకు అత్యంత సన్నిహిత మిత్రబృందంలో ఒకటిగా ఉన్నారు మన్మోహన్ సింగ్ నేతృత్వంలో రెండవసారి ఏర్పడిన యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ప్రభుత్వంలో సహాయం మంత్రిగా 28 మే 2009 నుండి 19 జనవరి 2011 వరకు ఉక్కు శాఖలోని అదేశ్ రోజు 19 జనవరి 2011 నుంచి 12 జులై 2011 వరకు భారీ పరిశ్రమ ప్రభుత్వ రంగ సంస్థల శాఖలను పనిచేసినాడు 2014లో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి స్థాపించిన జై సమైక్యాంధ్ర పార్టీలో చేరి ఉపాధ్యక్షుడు అయినాడు కానీ ఆ పార్టీని వదిలి తిరిగి జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరాడు 15వ లోక్సభ ఎన్నికలలో కాంగ్రెస్ సీట్ పై పోటీ చేశాడు కేవలం 25 వేల కోట్ల మెజార్టీ సాధించగలిగారు ఈరోజు అన్నయ్య గారి సాయి ప్రతాప్ జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరూ వాడు మీ కర్నాటి సదా మీ సేవలో కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# మా రంగారెడ్డి జిల్లాకు డిసిసి అధ్యక్షురాలుగా మహిళా నాయకురాలు రాణి రుద్రమదేవి లాంటి ఉక్కు మహిళను నియమించినందుకు అభినందనలు తెలుపుతూ వి మల్లేష్ యాదవ్

ఈరోజు మా రంగారెడ్డి జిల్లాకు కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలుగా నియమించిన మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మహేశ్వరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బిసి నాయకుడు వట్టేల మల్లేష్ యాదవ్ గారు ప్రత్యేకమైన ధన్యవాదాలు శుభాకాంక్షలు శుభాభివందనాలు ఈ పదవిని కేటాయించిన పిసిసి అధ్యక్షుడు గౌరవ మహేష్ కుమార్ గౌడ్ గారికి మరియు తెలంగాణ యువ ముఖ్యమంత్రివర్యులు ఉక్కుమనిషి నల్లమల్ల పులిబిడ్డ నిన్ను మరువదు మా రంగారెడ్డి గడ్డ అనే నినాదంతో మా రంగారెడ్డి జిల్లాకు ఒక రాణి రుద్రమదేవి లాంటి ఉక్కు మహిళను నియమించినందుకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గౌరవ మహేష్ కుమార్ గౌడ్ గారికి మరియు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కేసి వేణుగోపాల్ గారికి మరియు గౌరవ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే గారికి మరియు గౌరవ పెద్దలు సోనియా గాంధీ గారికి మరియు రాహుల్ గాంధీ గారికి మరియు గౌరవ ప్రియాంక గాంధీ గారికి మరియు ఢిల్లీ పెద్దలకు అందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మహేశ్వరం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వట్టేల మల్లేష్ యాదవ్ మీ అందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మా రంగారెడ్డి జిల్లాకు మచ్చలేని మహిళా నాయకురాలిని ఒక డైమండ్ లాంటి మహిళను ముత్యము లాంటి మహిళ నాయకురాలని మా రంగారెడ్డి జిల్లాకు మీరు కేటాయించినందుకు అభినందనలు, మరియు, 17,9,2026, రోజున మహేశ్వరం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారత ఫీచర్ సిటీలో గౌరవ కమిషనర్ గారు శశాంక గారిని కలిసి మహేశ్వరం జేఏసీ తరఫున జేఏసీ అధ్యక్షుడు వి రఘుపతి గారు మరియు గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ గారి ఆధ్వర్యంలో సుమారు 1000 మంది నాయకులు కార్యకర్తలు మహిళలు అందరం కలిసి కమిషనర్ శశాంక గారిని కలవడం జరిగింది మా మహేశ్వరం మండలాన్ని పూర్తిగా భారత్ ఫ్యూచర్ సిటీలో కలపాలని వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది దానికి కమిషనర్ గారు సానుకూలంగా స్పందిస్తూ మరియు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ పెద్దలు కేఎల్ఆర్ అనగా కిచెన్నగారి లక్ష్మారెడ్డి గారి యొక్క ఆదేశాల అనుసారంగా మహేశ్వరం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మేమందరం పాల్గొనడం జరిగింది ఇందులో ముఖ్య నాయకులు జేఏసీ అధ్యక్షుడు వి రఘుపతి గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ మరియు మహేశ్వరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బీసీ నాయకుడు వి మల్లేష్ యాదవ్ మరియు మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క గ్రామ సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు అందరం కూడా మూకుమ్మడిగా పాల్గొని మహేశ్వరం నియోజకవర్గం లో ఉన్నటువంటి బీరప్ప గుడి వద్ద నుండి డప్పు వాయిద్యాలతో కళాకారుల నృత్యాలతో మహిళ తల్లుల నృత్యాలతో ఆటపాటలతో తీన్మార్ డాన్స్ లతో ఆనందంగా




సంతోషాలు వెదజల్లుతూ ఆ యొక్క ఆనందానికి అవధులు లేవు అని చెప్పడానికి అక్కడికి వచ్చిన జనాన్ని చూసి మహేశ్వరం మండలంలో ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకుల గుండెల్లో రైలు పరుగులు పెట్టాయని చెప్పడానికి ఆ సభ నిదర్శనం ఆ యొక్క ఊరేగింపు నిదర్శనం మరియు గౌరవ ముఖ్యమంత్రివర్యులు మా ప్రాంతవాసి మా కల్వకుర్తివాసి మా మాడుగుల గౌరవఅల్లుడు నల్లమల్ల పులిబిడ్డ నిన్ను మరువదు మా మహేశ్వరం గడ్డ అనే నినాదంతో మేమందరం కూడా ముక్తకంఠంతో నినాదాలు చేసుకుంటూ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది మరియు ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న గౌరవ పెద్దలు కేఎల్ఆర్ గారికి అనగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలుపుతూ మరియు మా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు గౌరవ పెద్దలు శ్రీధర్ బాబు గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ శ్రీధర్ బాబు గారు మాట ఇచ్చిందు అలాగే కేఎల్ఆర్ గారు కూడా మా మండల ప్రజానీకానికి మండల కాంగ్రెస్ నాయకులకు మాట ఇచ్చిందు మాడమతిప్పని కేఎల్ఆర్ అలాగే యువ ముఖ్యమంత్రివర్యులు ఒకానొక బహిరంగ సభలో మహేశ్వరం మండలాన్ని పూర్తిగా భారత ఫీచర్ సిటీలో కలుపుతాను ఎలాంటి సందేహాలు లేవు అని చెప్పడం మా అందరినీ ఎంతో ఉత్సాహాన్ని నింపింది మరి ఈరోజు మా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా రాణి రుద్రమలాంటి ఉక్కు మహిళ నాయకురాలను నియమించినందుకు మరియు ప్రస్తుతం మా మహేశ్వరం నియోజకవర్గానికి మాజీ మంత్రివర్యులుగా ప్రస్తుత ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సబితా ఇంద్రా రెడ్డి గారి ఆటలు ఇక సాగవని కేంద్ర పెద్దలు రాష్ట్ర పెద్దలు చాలా సుదీర్ఘంగా ఆలోచించి బడంగ్పేట్ మాజీ మేయర్ ప్రజలతో మమేకమై ప్రజల కోసం పరితపిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఆదివాసి వర్గాలకు ఎప్పుడు కూడా 24/7 సేవలు అందిస్తూ వారికి అండ దండ నిలుస్తూ పగలనక ఎండనక వాననక ప్రజలతో మమేకమై సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం అనుకుంటూ ముందుకు సాగుతున్న మా బడంగ్పేట్ ముద్దుబిడ్డ మహేశ్వరం నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి ఒక్క కార్యకర్తను వెన్ను తట్టి నేనున్నానని భరోసానిస్తున్న ఒక మంచి నాయకురాలను మా రంగారెడ్డి జిల్లాకు నియమించినందుకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీకి మరియు ఏఐసీసీ పెద్దలకు అందరికీ కూడా మరొక్కసారి అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ మీ అభిమాన నాయకుడు మహేశ్వరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బిసి నాయకుడు వట్టేల మల్లేష్ యాదవ్ గారు అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలుపుతూ సదా మీ సేవలో వట్టేల మల్లేష్ యాదవ్ మహేశ్వరం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మరియు వీరితో పాటు మనసాన్పల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రస్తుతం వార్డు సభ్యులు ప్రజల మనిషి బీసీ నాయకుడు బూర మోని నరసింహ యాదవ్ వారు కూడా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వీరిద్దరు కూడా వరుసకు మేనమామ మేనల్లుడు వట్టెల మల్లేష్ మరియు బూర మౌని నరసింహ వీరిద్దరు కూడా చిగురింత పారిజాత నర్సింహారెడ్డి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిరి

# దుబ్బాకలో భక్తిశ్రద్ధలతో శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు

## సామూహిక లలితా సహస్రనామ పారాయణం, మహా హారతి



**మహాన్ న్యూస్, ?దుబ్బాక,సెప్టెంబర్ 20:** కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య 7వ రోజుకు చేరుకున్నాయి. ఫౌండేషన్ ప్రతినిధి కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు కంటిన్యూగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా సుమారు 250 మందికి పైగా మహిళలు పాల్గొని సామూహికంగా లలితా సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం స్వామివారికి శోభాయమానంగా మహా హారతి ఇచ్చారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ?ఆకట్టుకున్న భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందే గ్రామానికి చెందిన భజన సంఘం సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు, భజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కార్తిక స్వయంగా పాల్గొని భక్తులకు ప్రసాదాలు వడ్డించారు. ?సాయంత్రం వేళ చిన్నారులకు ఆటపాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభతో అలరించారు. నవరాత్రి ఉత్సవాలకు రోజురోజుకూ భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

మహాన్ న్యూస్

# ఛాయా రాజు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఛాయారాజ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఛాయారాజ్ శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రముఖ కవి రచయిత ఈయన జనసాహితీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసినాడు జననము కొంక్యాన చాయరాజ్ జననము, 6 జూలై 1948 గారా మండలం కొంక??యాన్నపేట మరణము 20 సెప్టెంబర్ 2013 రోజున గౌరా మండలం వేణుగోపాలపురం మరణ కారణం క్యాన్సర్ వ్యాధి నివాస ప్రాంతం గుజరాతిపేట శ్రీకాకుళం ఇతర పేర్లు వృత్తి జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుడు ప్రసిద్ధి ప్రముఖ కవి సాహితీవేత్త రచయిత జనసాహితి రాష్ట్ర అధ్యక్షుడు మతం హిందూ సంతానం ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు తండ్రి సూర్యనారాయణ తల్లి సూరమ్మ జీవిత విశేషాలు శ్రీకాకుళం జిల్లాలోని గార మండలం కొంకియానపేట గ్రామంలో, 6 జూలై 1948 రోజున కొంక్యాన సూరమ్మ సూర్యనారాయణ దంపతులకు ఛాయారా జన్మించినాడు ప్రాథమిక విద్యాభ్యాసం ఊర్లోనే సాగించినాడు బీఎస్సీ బీఈడీ చేసిన ఆయన ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 1968 నుండి పనిచేసినాడు సామాజిక శాస్త్రంలో ఎంఏ చదివినాడు ఈయన జీవశాస ఉపాధ్యాయులుగా పని చేసినాడు 2005లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దూసిపేటలో పదవీ విరమణ పొందినాడు మొదటి నుండి సాహిత్య కృషి సాగించినాడు శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటాన్ని కార్యరూపంగా మలిచినాడు కొండవాక్య గుమ్మ స్త్రీ పురుష సంబంధాలను విప్లవీకరించి నిరీక్షణ బుధుడు తొలికరు మన్ను నన్ను మౌనంగా ఉండనీయదు మాతృభాష దర్భిని రసస్పర్శ బుక్కేరు తదితర కథలు కావ్య రచనలు చేశారు ఆయన రచనలు శ్రీకాకుళం కారువాకిని ఆవిష్కరించారు 1980 లో జన సాహితీలో సభ్యునిగా చేరినాడు ఛాయారాజ్ 2007 నుండి ఇప్పటివరకు ఆ సమస్య రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నాడు ఫ్రీ వర్స్ ఫ్రంట్ తెలుగు వెలుగు ఆంధ్రప్రదేశ్ సాహితీ సంస్కృతిక సమాఖ్య జిల్లా సాంస్కృతిక మండలి అవార్డులు అందుకున్నాడు శిల్ప గతమైన శక్తులు ఎన్ని ఉన్నా కవికి వ్యక్తిత్వాన్ని ఇచ్చేవి అతని విశ్వాసాలు అభిప్రాయాలే సమాజం గురించి జీవితం గురించి స్థిరమైన అభిప్రాయాలు లేనివాడు ఎన్నాళ్లైనా తనదని చెప్పుకోదగ్గ వ్యక్తిత్వం పొందలేడు ఈ నిర్ణయం అన్న విలువలు తన ప్రతి రచనలను మేలవించి సామాజిక ప్రయోజనం పరమావధిగా రచనలు చేస్తున్న అతి కొద్ది మంది తెలుగు కవులలో ఛాయా రాజ ఒకడు శ్రీకాకుళం పట్టణానికి చెందిన కవి చాయరాజు 2005లో ప్రతిష్టాత్మక రివర్స్ ఫ్రంట్ అవార్డు లభించింది తెలుగు కవిత్వంలో రివర్స్ ఫ్రంట్ కు ఉత్తమ బహుమానం అన్న విలువ ఉంది ఛాయా రాజ రచించిన నవల కారువాకి ఆయన మరణానికి కేవలం ఆవిష్కరిద్దమైనది అలాగే 1959 నుండి టైటిల్ 70 నడుమ సాగిన శ్రీకాకుళ గిరిజన ఉద్యమాన్ని శ్రీకాకుళం కథా కావ్యంగా ఆయన ఆవిష్కరించినాడు ఉపాధ్యాయుడుగా పనిచేసిన అతను ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు ఈయన శ్రీకాకుళం పట్టణంలో గుజరాతిపేటలో నివాసం ఉంటున్న నాలుగు దశాబ్దాలుగా తెలుగు సాహితీ రంగానికి ఆయన సేవ చేసిన ఆయన 2013 సెప్టెంబర్ 20 రోజున మరణించినాడు అవార్డులు ప్రీవియస్ ఫ్రంట్ అవార్డు 2000 సంవత్సరంలో తెలుగు వికాసం అవార్డు 2006లో లాంగుణ్య మిత్రుల పురస్కారం 2005 బంగారు పతకం డాక్టర్ ఆవాన్ సర్ సోమ సుందర సత్కారం పిఠాపురం 2004 నవంబర్ 18న



ఛాయరాజ్

సోను లీటర్ ఇస్ ట్రస్ట్ వారి కృష్ణశాస్త్రి కావ్య పురస్కారం నవంబర్ 2010 ఈరోజు ఛాయా రాజు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ఎస్సి కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరు

ఉత్తర్‌ప్రదేశ్‌లో మహిళల భద్రతపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరని, అలా చేయడానికి ప్రయత్నించే వ్యక్తి తన మరణ శాసనంపై తానే సంతకం చేసుకున్నట్లు అవుతుందని హెచ్చరించారు. ఆదివారం లఖ్?నవూలో జరిగిన ఉత్తరప్రదేశ్ పోలీస్ శాఖలో కొత్తగా చేరిన సిబ్బందికి నియామక పత్రాల అందజేత అధికారిక కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కఠిన విధానంతో నేరస్థుల్లో భయాన్ని కలిగించిందని చెప్పారు. యూపీ పోలీసు వ్యవస్థ దేశవ్యాప్తంగా అధ్యయనం చేయదగిన ఒక పరిపాలనా నమూనాగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు.

"ఈ రోజుల్లో, వీధిలో నడిచే ఒక ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? ఎవరైనా అలా చేస్తే దాని పర్యవసానాలు ఏమిటో వారికి తెలుసు. ఒకవేళ ఆ పర్యవసానాలు ఏమిటో వారికి తెలియకపోతే, వారు తమ మరణ శాసనంపై తామే సంతకం చేసుకుంటున్నారని అర్థం చేసుకోవచ్చు. దీని గురించి వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే యూపీ పట్ల ప్రజల దృక్పథంలో వచ్చిన మార్పునకు, ఈ కొత్త ఇమేజ్‌ను రూపొందించడానికి యూపీ పోలీసులే స్వయంగా కృషి చేశారు."

తన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయిందని సీఎం యోగి వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లో అల్లర్లు అనేవి గతంలో మాటగా మారిపోయాయని అన్నారు. "యూపీలో అల్లర్లు జరగడం



లేదా? అశాంతి లేదా? అని కొందరు అడుగుతుంటారు. లేదు, ఇప్పుడు అల్లర్లు జరగడం లేదు. అల్లర్లు ఎలా ఉండేవో ప్రజలు మర్చిపోకూడదనే ఉద్దేశంతో అప్పుడప్పుడు కేవలం 'మాక్ డ్రిల్స్' మాత్రమే నిర్వహిస్తుంటాం! అని వారికి చెబుతాను." ముఖ్యమంత్రి అన్నారు. "యూపీలో రోజూ అల్లర్లు చెలరేగేవి. కర్ఫ్యూలు నెలల తరబడి కొనసాగేవి. అలీగఢ్‌లో, మేరఠ్?లో అల్లర్లు జరిగాయి. ముజఫర్‌నగర్‌లో ఆరు నెలల పాటు అల్లర్లు నిర్విరామంగా కొనసాగాయి. సామాన్య పౌరులు, వ్యాపారుల సంగతి పక్కన పెట్టండి. ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, చివరకు న్యాయవ్యవస్థకు కూడా మాఫియా ఒక సవాలుగా ఉండేది! ఒకవేళ మాఫియా కాన్వాయ్ వెళుతుంటే ముందు వారిని వెళ్లనిచ్చేందుకు న్యాయాధికారుల వాహనాలను ఆపేసేవారు. ఈ రోజు, ఏ గ్యాంగ్‌స్టర్ అయినా బహిరంగ జీపులో ఆయుధాలు ప్రదర్శిస్తూ బీభత్సం సృష్టించగలడా? ఈ రోజు, పండుగలకు ముందు అశాంతిని రెచ్చగొట్టడానికి ఎవరైనా ధైర్యం చేస్తారా? ఈ రోజు ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రంలో ఎవరైనా వరుస అల్లర్లను ప్రేరేపించగలరా? ఈ మొత్తం పరివర్తనకు యూపీ పోలీసులు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా పరిపాలనా నమూనాల గురించి చర్చ నడిచినప్పుడల్లా, యూపీ పోలీస్? మోడల్? గురించి కూడా మాట్లాడుకోవడం మీరు గమనించే ఉంటారు."

ప్రభుత్వ నియామకాల్లో వ్యవస్థాగత అవినీతికి పాల్పడ్డారని గత ప్రభుత్వాలపైనా యూపీ సీఎం యోగి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు మొత్తం పోలీసు నియామక వ్యవస్థే అపఖ్యాతి పాలైందని గుర్తుచేశారు. పరిపాలనా యంత్రాంగంపై ప్రజలకు నమ్మకాన్ని పునరుద్ధరించడానికి పారదర్శకమైన, ప్రతిభ ఆధారిత నియామక ప్రక్రియ అత్యవసరమని సీఎం యోగి స్పష్టం చేశారు. "గతంలో పరీక్షల విశ్వసనీయతపై నిరంతరం ప్రశ్నలు తలెత్తేవి. ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు విపరీతంగా ఉండేవి. అంతేకాకుండా పరీక్ష ఒకరు రాస్తే నియామక పత్రం మరొకరు తీసుకునే దుస్థితిలో యూపీ పోలీస్ వ్యవస్థ ఉండేది! అసలు దరఖాస్తు చేసుకోని వారికి కూడా ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చేవారు. కానీ నిజమైన, అర్హులైన అభ్యర్థులకు మాత్రం నిరాశే మిగిలేది. దీనిపై సుదీర్ఘ విచారణలు జరిగినప్పటికీ, ఫలితం మాత్రం శూన్యం." అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.

# "ఓటర్ల తొలగింపు వెనుక అమిత్ షా ఉన్నారు"

ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ మరోసారి ఆరోపణలు చేసింది. వివిధ రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. తొలగించిన వారిలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారని నిరూపించేందుకు ఆధారాలు ఉన్నాయని ఆయన అన్నారు. సర్‌ను 'అమిత్ షా ప్రేరేపిత ఓటర్ల తొలగింపు' ప్రక్రియగా కాంగ్రెస్ అభివర్ణించిందని తెలిపారు. దీనిని రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం 2025 జూన్‌లో బిహార్‌లో ప్రారంభించిందని జైరాం రమేశ్ తెలిపారు. అనంతరం 2025 నవంబర్‌లో తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండో దశను చేపట్టిందని పేర్కొన్నారు. ఈ రెండు దశల్లో కలిపి 7.8 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు ముందు ఉన్న ఓటర్ల జాబితాతో పోలిస్తే ఇది 13 శాతం తొలగింపు రేటు అని చెప్పారు. 2026 మధ్యకాలంలో 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ ప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుతం మూడో దశలో 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన గణాంకాలను పరిశీలిస్తే, మొత్తం 36.06 కోట్ల మంది ఓటర్లలో 6.18 కోట్ల మంది పేర్లు తొలగించారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీని ప్రకారం తొలగింపు రేటు 17 శాతానికి పైగా ఉందన్నారు. మరో 5.43 కోట్ల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి, ఓటర్ల జాబితాలో తమ పేర్లు కొనసాగించేందుకు అదనపు పత్రాలు సమర్పించాలని కోరుతున్నారని తెలిపారు.

**మరో 15 శాతం మంది పేర్లకు ముప్పు**

పత్రాలు సమర్పించాల్సిందిగా నోటీసులు అందుకున్న 5.43 కోట్ల మంది పేర్లు కూడా తొలగించే అవకాశం ఉందని జైరాం రమేశ్ అన్నారు. దీంతో మొత్తం 32 శాతం మంది ఓటర్లు, అంటే దాదాపు ప్రతి ముగ్గురిలో ఒకరు, ఇప్పటికే పేర్లు తొలగించిన లేదా తొలగింపు ముప్పును ఎదుర్కొంటున్న పరిస్థితిలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో పేర్లను తొలగించిన తర్వాత కూడా ఇంకా ధ్రువీకరణ అవసరమైన ఓటర్లు ఇంత పెద్ద సంఖ్యలో ఎలా ఉన్నారని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ఈ గణాంకాలు సర్? ప్రక్రియలో నిర్మాణాత్మక లోపాలు ఉన్నాయనే విషయాన్ని చూపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఇవన్నీ కాంగ్రెస్ చేసిన ఆరోపణలేనని, ఎన్నికల సంఘం అధికారిక గణాంకాలతో వాటిని వేరు చేసి చూడాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం ప్రకారం మూడో దశలో 36.73 కోట్ల మంది ఓటర్లను ఇంటింటికీ వెళ్లి ధ్రువీకరించే ప్రక్రియ చేపట్టారు.

**రాష్ట్రాల వారీగా కాంగ్రెస్ ప్రస్తావించిన గణాంకాలు**

సర్?లో భాగంగా పలు రాష్ట్రాల్లో పేర్ల తొలగింపు, తొలగింపు ముప్పు అధికంగా ఉందని కాంగ్రెస్ పేర్కొంది. జైరాం రమేశ్ వెల్లడించిన గణాంకాల ప్రకారం, దిల్లీలో 53.73 శాతం, చండీగఢ్‌లో 52.58 శాతం, ఝార్ఖండ్‌లో 39.57 శాతం, ఉత్తరాఖండ్‌లో 35.71 శాతం, మేఘాలయలో 35.36 శాతం, మహారాష్ట్రలో 33.88 శాతం, తెలంగాణలో 48.90 శాతం, కర్ణాటకలో 27.6 శాతం, హరియాణాలో 37.5 శాతం, ఒడిశాలో 23.67 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 21.17 శాతం, పంజాబ్‌లో 15.23 శాతం ఉన్నాయని తెలిపారు.

కర్ణాటక, తెలంగాణ, ఝార్ఖండ్‌లో తొలగింపు ముప్పును ఎదుర్కొంటున్న ఓటర్ల జాబితాలను బహిరంగంగా అందుబాటులో ఉంచారని జైరాం రమేశ్ తెలిపారు. దీనివల్ల ఓటర్లు తమ పేర్లు ఆ జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకునే అవకాశం ఉందన్నారు. దిల్లీ ఈ జాబితాను సెప్టెంబర్ 19న ప్రజల ఒత్తిడి మేరకు మాత్రమే బహిరంగంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు.

## వినాయక మండపాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్...

మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కూన,.. కాంగ్రెస్.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 20 ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్ మేడ్చల్.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని రంగారెడ్డి నగర్ పిఎం రెడ్డి నగర్ గణేష్ నగర్ చిత్తారమ్మ దేవి నగర్ ప్రసన్న నగర్ భవాని నగర్ పద్మా నగర్ చంద్రగిరి నగర్ రిజ్ టవర్ లెనిన్ నగర్ వాణి నగర్ శ్రీరాంనగర్ ద్వారకా నగర్ శ్రీనివాస్ నగర్ శ్రీ వెన్ ఎం లేవు చింతల్ సర్కిల్ మాదే పురం యండమూరి ఎంక్లేవ్ బాచుపల్లి సత్యం హైట్స్ నిజం నిజాంపేట తదితర బస్తీలు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తది అనంతరము శ్రీశైలం గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించిన వినాయక కమిటీ నాయకులు మరియు పండితులు.

## ఈరోజు మహేశ్వరం మండల కేంద్రంలోని సంజీవయ్య నగర్ కాలనీ బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటి మనోహర్



ఈరోజు సాయంత్రం 6 గంటలకు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో సంజీవయ్య నగర్ కాలనీలో బజరంగ్దళ్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటి మనోహర్ గారు వీరితోపాటు మాతాజీ ఎలక్ట్రికల్ అధినేత రాజు భాయ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మరి ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు మాతాజీ ఎలక్ట్రికల్ అధినేత రాజు భాయ్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ బజరంగ్ దళ్ యువజన సంఘం నాయకు అందరు కూడా పాల్గొనడం జరిగింది మరి ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి నిర్వాహకులు బజరంగ్దళ్ యువజన సంఘానికి మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి నిర్వాహకులు రాజు భాయ్ గారికి వీరితోపాటు దినేష్ మరియు రాకేష్ పాల్గొని వారి యొక్క హస్తములచే భోజనాలను వడ్డించడం జరిగింది మరియు భోజనాలు వడ్డించిన వారిలో పెయింటర్ కుశల్ ఏర్పుల నరేష్ చిందం జంగయ్య సున్నం కృష్ణ మామిడి ఆనంద్ మామిడి అనిల్ జాల రాజు మూడవత్ వినయ్ నాయక్ కేసి తాండ మరియు చాలామంది యువకులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా జరిపినందుకు మరియు నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన ఆహ్వానితుడు మాతాజీ ఎలక్ట్రికల్ అధినేత రాజు భాయ్ గారికి మరియు నా యువకులకు నా యువతి యువకులకు అక్కడి వచ్చేసిన నా కొడుకులు నా కోడళ్ళు నా సోదరీ సోదరీమణులు నా అక్క చెల్లెలు మహిళా తల్లులకు మహిళా యువతి యువకులకు మరియు అలాగే బజరంగ్దళ్ యువజన సంఘం సభ్యులందరికీ నన్ను ఆహ్వానించి నాకు ఘనంగా శాలువాతో సత్కరించి నాకు స్వీట్ భోజనం పెట్టించిన రాజు భాయ్ గారికి మరియు అక్కడి నిర్వాహకులు అందరికీ పేరుపేరునా మీ అందరికీ మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు మరి శుభాభివందనాలు తెలుపుతూ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మీ అందరివాడు మీ కర్నాటి ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పేలా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లాడే మల్లేశం, శ్రవణ్ రెడ్డి, మోహన్ సింగ్ నాయక్, వెంకట్, మల్లేశం గౌతమ్, దిలీప్, వాజిత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఆయా మండపాల వద్ద భక్తులు, యువకులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామక్కపేటలో రామ్ సేనా యూత్ ఆధ్వర్యంలో 'ఇరుముడి' సినిమా ప్రదర్శన



**మహాన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబర్ 20** దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో రామ్ సేనా యూత్ ఆధ్వర్యంలో 'ఇరుముడి' సినిమా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత పాల్గొని సినిమాను ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. భారతీయ కుటుంబ విలువలు, సమాజం ఎలా ఉండాలి అనే విషయాలను 'ఇరుముడి' సినిమా కళ్లకు కట్టినట్టుగా చూపించిందని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రులతో ఎలా మెలగాలి, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలు ఎలా ఉండాలి అనే విషయాలను ఈ సినిమా ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. కుటుంబ వ్యవస్థ ఎలా ఉండాలి, కుటుంబ విలువలను ఎలా కాపాడుకోవాలి అనే విషయాలను ఈ సినిమా చక్కగా చూపించిందని పేర్కొన్నారు.సినిమాలోని సందేశాత్మక దృశ్యాలను చూసి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సినిమా మంచి సందేశాన్ని అందించిందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రామ్ సేనా యూత్ సభ్యులు క్రాంతి కుమార్, అజయ్,వంశీ,సాయి రాజ్,హరీష్, రాజు, మిద్దె నరేష్,అఖిల్, ప్రకాష్,కమల్, అశ్విత్, యశ్వంత్, నవదీప్,వినయ్,తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు రామ్ సేనా యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551